www.sakshieducation.com

# సాంఘీక శాస్త్రం నమూనా ప్రశ్న పత్రం – II

## పేపర్ - I

## పార్ట్ ఎ & బి

**X class**

సమయం: **2:45** గం॥లు                                                  గరిష్ఠ మార్కులు: **40**

**సాధారణ సూచనలు:**

**(I)** ఈ ప్రశ్నాపత్రంలో మూడు **(i, ii, & iii)** సెక్షన్‌లున్నాయి.

**(II)** అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

**(III)** సెక్షన్ **–iii** లో అంతర్గత వెసలుబాటు కలదు.

**(IV)** మీ కివ్వబడిన 2.45 ని॥ సమయంలో 15ని॥ సమయం ప్రశ్నపత్రం చదివి అవగాహన చేసుకోవడానికి కెటాయించబడింది.

### పార్ట్ – A (Max. Marks: 35)

**విభాగం – I**                                                  **7 × 1 = 7**

**సూచనలు:**

**(I)** అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

**(II)** ప్రతి ప్రశ్నకు 1 మార్కు

**(III)** సమాధానము 1 లేదా 2 వాక్యాలలో వ్రాయుము

1 నిమ్న హిమాలయాలలో గల వేసవి విడిదిప్రాంతాల పేర్లు వ్రాయండి.

2. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో తొలకరి జల్లులను 'మామిడి జల్లులు' అని ఎందుకు అంటారు?

3. విమానాశ్రయ నగరాలలో ఉండే సౌకర్యాలేవి?

4. ప్రాథమిక రంగానికి సంబంధించిన ఏవేని రెండు కార్యకలపాలు పేర్కొనండి.

5. ఆహార భద్రతకు కావలసిన ముఖ్యమైన అవసరమేమిటి?

క్రింది పట్టికను గమనించి 6 మరియు 7 ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

ఉపాధి పొందుతున్న వారి శాతం

| సంవత్సరం | వ్యవసాయం | పరిశ్రమలు | సేవలు |
|---|---|---|---|
| 1972–73 | 74% | 11% | 15% |
| 2011–12 | 49% | 24% | 27% |

6. ప్రస్తుత కాలానికి కూడా ఎక్కువ ఉపాధి కల్పించుచున్న రంగమేది?

7. పరిశ్రమలు, మరియు సేవల రంగంలో ఉపాధి అవకాశాలు పెరగటానికి గల కారణాలు రెండింటిని వ్రాయుము.

www.sakshieducation.com

## విభాగం – II  6 × 2 = 12

సూచనలు:

(I) అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(II) ప్రతి ప్రశ్నకు 2 మార్కు

(III) సమాధానము 4 లేదా 5 వాక్యాలలో వ్రాయుము

8 పట్టణీకరణ సమస్యలు వ్రాయండి.

9. తెలంగాణ అవుట్‌లైన్ పటం గీయండి.

10. న్యాయమైన ప్రపంచీకరణ అందరికీ అవకాశాలను సృష్టిస్తుంది. న్యాయమైన ప్రపంచీకరణకై కొని చర్యలను సూచించుము.

11. భౌతిక పెట్టుబడి మరియు నిర్వాహక పెట్టుబడి మధ్యగల తేడాలు వ్రాయండి.

12. భూమి, నీటికి గల సంబంధం భారతదేశ శీతోష్ణస్థితిని ఎలా ప్రభావితం చేస్తుంది?

13. వలసవెళ్ళిన వాళ్ళ స్వంత ప్రాంతం పై అంతర్జాతీయ వలస ప్రభావాన్ని వివరించండి.

## విభాగం – III  4 × 4 = 16

సూచనలు:

(I) అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(II) ప్రతి ప్రశ్నకు 4 మార్కు

(III) సమాధానము 8 లేదా 10 వాక్యాలలో వ్రాయుము

(IV) ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసలు బాటు కలదు. ఏదేని ఒక దానిని ఎన్నుకొని సమాధానము వ్రాయుము.

14. క్రింది పేరాగ్రాఫ్ చదివి వాఖ్యానించండి.

దేశంలో అనేక ప్రాంతాలలో మగపిల్లల చదువుతో పోలిస్తే ఆడపిల్లల చదువుకు తక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆడపిల్లలు కొన్ని తరగతులు చదువుతారు కానీ పాఠశాల విద్య పూర్తి చెయ్యరు. ఆడపిల్లల పట్ల అంతగా వివక్షత లేకపోవడటం అనేది హిమాచల్ ప్రదేశ్‌లో చెప్పుకోదగిన విషయం. కొడుకుల లాగానే కూతుళ్లు కూడా చదువుకోవాలని అక్కడి తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

లేదా

వేగమైన ఆర్థిక అభివృద్ధి వల్ల అనేక రంగాలలో ఇప్పటికే మనం వ్యతిరేక పరిణామాలను చవి చూస్తున్నాం – భూగర్భజలాలు, రసాయనిక పురుగుమందుల సమస్యలు ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణలు. పర్యావరణంపై ఆధారపడి అనేక వేల సమూహాలు నివసిస్తున్నాయి. పర్యావరణాన్ని విధ్వంసం చెయ్యటమంటే ఈ సమూహాలను మట్టు పెట్టటమే. అభివృద్ధికి పేద ప్రజలను మూల్యం చెల్లించమనటం న్యాయం కాదు.

15. సుస్థిరాభివృద్ధి పై అవగాహన కల్పించుటకై ఒక కరపత్రాన్ని తయారు చేయుము.



www.sakshieducation.com

లేదా

అభివృద్ధిలో పర్యావరణం పాత్రను వ్రాయుము

16. క్రింది ప్రాంతాలను మీ కివ్వబడిన భారతదేశ పటంలో గుర్తించుము

ఎ. 1. ఒడిసా రాజధాని 2. కావేరినది

3. కన్యా కుమారి 4. మాల్వాపీఠభూమి

(లేదా)

బి. 1. అతిపెద్ద ద్వీప కల్ప నదీ వ్యవస్థ 2. గోవా

3. అన్తెముడి శిఖరం 4. వింధ్య పర్వతాలు

17. క్రింది పట్టికను పరిశీలించి వివిధ రాష్ట్రాలను పోలుస్తూ ఒక పేరాగ్రాఫ్ వ్రాయుము.

కొన్ని రాష్ట్రాలకు సంబంధించి కొన్ని తులనాత్మక గణాంకాలు

| రాష్ట్రం | తలసరి ఆదాయం 2012 | శిశు మరణాలు వెయ్యికి 2011 | అక్షరాస్యత శాతం 2011 |
|---|---|---|---|
| పంజాబీ | 76,895 | 28 | 75 |
| హిమాచల్ ప్రదేశ్ | 75,185 | 36 | 82 |
| బీహార్ | 22,582 | 43 | 61 |

లేదా

క్రింది గ్రాఫ్‌ను పరిశీలించి భారతదేశపు స్థూల దేశీయోత్పత్తి కొన్ని వాక్యాలు వ్రాయము.

భారత దేశ స్థూల దేశీయోత్పత్తి పెరుగుదల రేటు



www.sakshieducation.com

www.sakshieducation.com

## పార్ట్ – B

సమయం: 30 ని | మార్కులు: 05

సూచనలు:

(I) అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(II) ప్రతి ప్రశ్నకు 1/2 మార్కు

(III) ప్రతి ప్రశ్నకు నాలు **(A, B, C & D)** సమాధానాలు ఇవ్వబడినాయి సరియైన సమాధానాన్ని ఎన్నుకొని బ్రాకెట్లలో వ్రాయుము

1. కర్కట రేఖ ఈ రాష్ట్రాల గుండా పయనించదు. ( )
   1. గుజరాత్ 2. రాజస్థాన్ 3. మధ్యప్రదేశ్ 4. ఒడిసా
2. దేశాలను వర్గీకరించడానికి ప్రపంచ బ్యాంకు ఉపయోగించునది ( )
   1. GDP 2. తలసరి ఆదాయం 3. GNP 4. కొనుగోలు శక్తి
3. గత 30 సంవత్సరములుగా ఈ రంగంలో అత్యధిక పెరుగుదల కలదు ( )
   1. సేవలరంగం 2. వ్యవసాయం 3. వ్యవస్థీకృత 4. 2, 3
4. పశ్చిమ విక్షోభాల వలన ఈ ప్రాంతంలో వర్షపాతం సంభవిస్తుంది. ( )
   1. తూర్పుతీరమైదానం 2. పశ్చిమ తీరమైదానం
   3. దక్కన్ పీఠభూమి 4. ఉత్తర భారతదేశం
5. ‘V’ ఆకారపు లోయలు వీటి వలన ఏర్పడుతాయి. ( )
   1. నదులు 2. హిమానీనదాలు 3. భూకంపాలు 4. అగ్నిపర్వతాలు
6. అధిక జన సాంద్రతను కారణం కానిది ( )
   1. సారవంతమైన నేల 2. తక్కువ వర్షపాతం
   3. అధిక వర్షపాతం 4. చదునైన నేలలు
7. మెగాసిటీకి ఉదాహరణ (మహానగరం) ( )
   1. ముంబయి 2. చెన్నై 3. హైద్రాబాదు 4. బంగళూరు
8. వర్షాకాలపు పంట ( )
   1. ట్రాక్ 2. రబీ 3. ఖరీఫ్ 4. జయాద్
9. ప్రభుత్వం వీరికి సహాయం చేయుటకై కనీస మద్దతు ధరను ప్రకటిస్తుంది. ( )
   1. టోకు వర్తకులకు 2. చిల్లర వర్తకులకు 3. రైతులకు 4. వ్యాపారులకు
10. భారతదేశంలో ఆహార ధాన్యాలు అందుబాటులో ఉండటానికి అతి ముఖ్యమైనవి ( )
    1. సూపర్ మార్కెట్‌లు 2. రేషన్ దుకాణాలు 3. టోకు దుకాణాలు 4. వారపు సంత

www.sakshieducation.com